జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ | సోమవారం 1 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 119 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

## జలసాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం



రౌండ్ టేబుల్ సమావేశం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక బీఈడీ కళాశాలలో జల సాధన సమితి కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 20, 21, 22 ప్యాకేజీలో భాగంగా 22వ ప్యాకేజీ పనులు సాగటం లేదని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కామారెడ్డి లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 21, 22 ప్యాకేజీలను మార్చినటువంటి కెసిఆర్ ప్రభుత్వం ఎట్లాంటి నిధులు వెచ్చించకుండా తాత్సారం చేసింది. ఇప్పటికే పుష్కర కాలం గడిచిపోయింది.ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా కామారెడ్డి,ఎల్లారెడ్డి ప్రాంత ప్రజలను మోసం చేస్తుందనీ అన్నారు.ఈ సమావేశంలో ప్రధాన వక్తగా మాట్లాడిన రిటైర్డ్ ఇంజనీర్ గోపాల్ కేవలం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో, నిధులు ఇవ్వకపోవడంతో మాత్రమే ఈ ప్రాజెక్టు పనులు సాగటం లేదని 20వ ప్రాధాన్యతగా ఈ ప్రాజెక్టును నిర్ణయించిందని, దాని కోసం ఈ ప్రాంత ప్రజలు ఉద్యమిస్తేనే తప్ప పనులు ప్రారంభం కావని అన్నారు. కేవలం 2000కోట్లతో మాత్రమే పూర్తయ్యే ఈ ప్రాజెక్టును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. వేలాది కోట్ల రూపాయలతో ఇతర ప్రాజెక్టులకు కేటాయించుకుంటున్న ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు.

### కన్కల్, తాడ్వాయి, కృష్ణాజివాడి గ్రామాల్లో

## గ్రామదేవతలకు బోనాలు



భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన గ్రామస్తులు

గ్రామ సుభిక్షం, పాడిపంటల సమృద్ధి, మంచి వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు

## నెలలు నిండక ముందే జన్మించిన శిశువుకు ప్రాణం పోసిన వైద్యులు



కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలలు నిండక ముందే జన్మించిన ఓ నవజాత మగ శిశువు ప్రాణాలను వైద్యులు, 108 అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తత, సేవాభావంతో కాపాడిన ఘటన హృదయాలను హత్తుకుంటోంది. ప్రభుత్వ వైద్య సేవలు, అత్యవసర వైద్య సిబ్బంది సమయస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిన ఈ ఘటన ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పల్వంచ మండలం భవానిపేట గ్రామానికి చెందిన గీద మానస తన మూడవ కాన్పులో నెలలు నిండక ముందే ఓ మగ శిశువుకు జన్మనిచ్చింది. అయితే జన్మించిన వెంటనే శిశువు పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. శిశువు నిర్జీవ స్థితిలో ఉండటంతో పాటు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, శరీర బరువు కూడా చాలా తక్కువగా ఉండింది. సాధారణంగా పుట్టిన వెంటనే ఏడవాల్సిన శిశువు ఎలాంటి స్పందన చూపకపోవడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. వెంటనే స్పందించిన కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పిల్లల వైద్యులు శిశువుకు అత్యవసర చికిత్స అందించారు. శ్వాస సక్రమంగా అందేలా పలు వైద్య చర్యలు చేపట్టి శిశువును సాధారణ స్థితికి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించారు. అయినప్పటికీ శిశువు ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడకపోవడంతో మెరుగైన వైద్య సేవల కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. శిశువును నిజామాబాద్‌కు తరలించే సమయంలో 108 అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈ ఏం టి ) కృష్ణస్వామి అసాధారణ సేవా దృక్పథాన్ని ప్రదర్శించారు.



## బదిలీపై వెళ్లిన మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ : శివకుమార్



**సిరికొండ ( ప్రజా జ్యోతి) మే 31** సిరికొండ మండల కేంద్రంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ శివకుమార్ బదిలీపై హైదరాబాదుకు వెళ్లారు ఏఈ శివకుమార్ మాట్లాడుతూ సిరికొండ మండలంలో గత 8 సంవత్సరాలుగా విధులు నిర్వహించాలని తన విధుల్లో భాగంగా తనకు సహకరించిన అధికారులు మరియు సిబ్బంది అన్ని గ్రామాల సర్పంచులా కు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు తన స్థానంలో అర్గుల్ నుంచి అన్వేష రెడ్డి వస్తున్నట్లు ఆయన తెలియజేశారు

## పెద్ద వాల్గోట్ గ్రామంలో ఘనంగా గ్రామదేవతల ప్రతిష్ఠాపన మహోత్సవం





పెద్ద వాల్గోట్ గ్రామంలో గ్రామదేవతల ప్రతిష్ఠాపన కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ వీధుల గుండా మహిళలు బోనాలు, కలశాలతో శోభాయాత్ర నిర్వహించగా, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ రాము, వీడీసీ చైర్మన్ సాగర్ రెడ్డి, వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాలు, పంటల అభివృద్ధి కోసం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వనిత నర్సింగ్ మాట్లాడుతూ గ్రామ ఐక్యతకు, సంప్రదాయాల పరిరక్షణకు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ రాము, వీడీసీ చైర్మన్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో ప్రతిష్ఠాపన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామదేవతల ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తుల జయజయధ్వానాలతో సందడిగా మారింది.

## కందకుర్తి త్రివేణి సంగమం వద్ద ప్రత్యేక పూజలు..



**ప్రజా జ్యోతి బోధన్. మే. 31.**.బోధన్ డివిజన్లోని రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమంలో జస్ట్ పౌర్ణమి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తల్లి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు నీటిలో తిప్పలు వదులుతూ భక్తులు త్రివేణి సంగం పుణ్య స్థానాలు ఆచరించి అనంతరం భక్తులు నది ఒడ్డున ఉన్న పురాతన శివాలయం శివుని దర్శించుకుని ప్రతి ఒక్క అభిషేకాలు అర్చనలు చేయించుకున్నారు ప్రతి అమావాస్య పౌర్ణమికి త్రివేణి సంఘంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్నానాలు ఆచరించి శివుని దర్శించుకుని పాలకాయలు కొట్టి శని దర్శించుకోవడం మన ఆచారం

## ఫీల్డ్ అసిస్టెంట్ దురుసు ప్రవర్తనపై కార్మికుల ఆవేదన...

**ప్రజా జ్యోతి బోధన్. మే.** 31..ఆదివారం రోజునా ఫోటోలు దింపడం జరిగింది ఈరోజు 31-05-2026

వివరాలు:

శిగ్రామం పెంటాఖుర్దు /బోధన్ మండలం/జిల్లా నిజామాబాద్ పని పేరు చెరువు పరిధిలో మట్టి ఎత్తిపోయటం

పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు లేబర్లు ఆరోపిస్తున్నారు. పనుల నిర్వహణ సమయంలో కూలీలతో అవమానకరంగా మాట్లాడటం, బెదిరింపులకు దిగడం వల్ల కూలీలకు మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి, కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఉద్యోగులు కార్మికుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

కార్మికుల డిమాండ్:

ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలి.

బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలి.

కార్మికుల హక్కులను పరిరక్షించాలి.

## ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలి-సిపిఐ డిమాండ్.



**కోటగిరి, మే 31, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ స్కూల్లో సిపిఐ మండల విస్తృత సమావేశం ఏ.విట్టల్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ దుబాస్ రాములు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో ప్రవేశపెట్టిన ఫేస్ రికగ్నైజేషన్ విధానంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు యాప్ కూలి ముఖాన్ని గుర్తించలేక అధికారులు పలుమార్లు ప్రయత్నించిన ఫోటో క్యాప్సరింగ్ కాకపోవడంతో సమయం వృధా అవుతున్నది పనిచేస్తున్న కూలీలకు త్రాగునీరు ఎండలకు తట్టుకోవడానికి ఇతర ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని కల్పించడంతోపాటు రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పండించినటువంటి వడ్లను కొనుగోలు చేసి మద్దతు ధర పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, సిపిఐ మండల కార్యదర్శి కొట్టే.ప్రసాద్,

## ఏడవ రోజుకు చేరిన వివో ఎలా ధర్నా



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )**మే 31ఆరాకోర వేతనాలతో జీవనం సాగించడం కష్టంగా మారిందని పేర్కొంటూ ఇందల్వాయి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా విఓఏలు కు కనీస వేతనం వేతనం 26,000 ప్రకటించాలని జీవిత బీమా వర్తింపచేయాలని 58 జీవోను రద్దు చేయాలని అధ్యక్షురాలు అన్నారు ప్రస్తుత ధరల పరిస్థితుల్లో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు చెల్లించలేక, నిత్యావసర సరుకులు కొనలేక, పిల్లలకు మెరుగైన విద్య అందించలేక ఇబ్బందులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరికి ప్రభుత్వం వెంటనే స్పందించి వివో ఎలా వేతనాలను పెంచి ఆదుకోవాలని కోరారు. అనంతరం వివో ఎలా అధ్యక్షురాలు సరళమాట్లాడుతూ విఓఏలను హెచ్ఆర్ ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని, విధి నిర్వహణలో ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో రూ.20 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జె రాధిక. సువర్ణ. స్వప్న. మమత. అజిత. సౌమ్య. స్వప్న పాల్గొన్నారు

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ





**సిరికొండ( ప్రజా జ్యోతి ) మే 31** సిరికొండ మండలం గడ్కోలు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలోగ్రామంలో పోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించి అమ్మవారికి నైవేద్యాలు మొక్కులు తీర్చుకున్నారు వర్షాకాలం పంటలు సమృద్ధిగా పండాలని పురుగులు ఆశించకుండా సమృద్ధిగా ఉండాలని సీజన్ వ్యాధులు రాకుండా ప్రబలకుండా అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామస్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఐకెపి వివోఏ ల నిరవధిక సమ్మెకు బీజేపీ పార్టీ మద్దతు



**రుద్రూర్,మే 31(ప్రజా జ్యోతి)** : రుద్రూర్ మండల కేంద్రంలోని మండల సమీకృత కార్యాలయం ఎదుట ఐకెపి వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు బీజేపీ పార్టీ శ్రేణులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివోఏలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని,పని భారం తగ్గించాలని,అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే జీఓ 58ను సవరించి,వివోఏలకు రూ.20 లక్షల వరకు సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ సమ్మెలో అధ్యక్షురాలు జరిన, ఉపాధ్యక్షురాలు జిజియా భాయ్, కార్యదర్శి జి.స్వరూప,సహాయ కార్యదర్శి నాగరాణి,కోశాధికారి లావణ్య,జ్యోతి,బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ,నాయకులు ఎముల గజేందర్,కటిక రామ్ రాజ్,వడ్ల సాయినాథ్,కుమ్మరి గణేష్,రేపల్లి సాయిప్రసాద్,తీగుళ్ల రాజా వరప్రసాద్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించిన: నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంపల్లి మహేంధర్





**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి ) మే 31** నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఎగ్జిక్యూటివ్ మీటింగు ఈరోజు మాధవ నగర్ యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో అసెంబ్లీ యువజన అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఇంచార్జ్ కలగడ్డ శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం చేయడానికి యువజన కాంగ్రెస్ నాయకులు ముందుండాలని కోరారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికల్లో అవకాశం కల్పించాలని యువజన నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు అలాగే సొసైటీ నామినేటెడ్ పోస్టులకు కూడా యువజన నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సంతోష్ నిజామాబాద్ రూరల్ వైస్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, జనరల్ సెక్రటరీలు పురుషోత్తం, భూపతి, సోయబ్ , రాజు, రాఘవ, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఈశ్వర్ సింగ్ మహారాజ్ 36వ పుణ్యతిథీ



**డిచ్ పల్లి ప్రజాజ్యోతి మే 31** డిచ్‌పల్లి మండలం నడిపల్లి తండా గ్రామంలోఈశ్వర్ సింగ్ మహారాజ్ 36వ పుణ్యతిథి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మౌళి మహారాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు, భజనలు, హోమ కార్యక్రమాలు చేశారు . ఆయనతోపాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.జ్ఞానేశ్వర్ మళి మారాజ్ భక్తులను ఆశీర్వదించారు.అనంతరం భోగ్ బండార నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మౌళి మహారాజ్ మాట్లాడుతూ బంజారా లు సన్మార్గంలో నడిచేందుకు గురువుల అడుగుజాడల్లో నడుస్తూ సన్మార్గాన్ని అలవర్చుకోవాలని తమ జాతి అభివృద్ధికి తోడ్పడాలని మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ బాదావత్ వెంకటరామ్ నాయక్, కార్బరీ బజాజ్ గులాబ్,పెద్దలు బాదావత్ రఘునాథ్, పవర్ మాంజి, సర్పంచ్ పవర్ శాంతిలాల్, ఉప సర్పంచ్ బాదావత్ గణేష్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వరి కొనుగోళ్లపై బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయం: మానాల మోహన్ రెడ్డి ధ్వజం

**రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు.**

**వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.**

**బీజేపీ, బీఆర్ఎస్ నాయకులవి పగటి వేషాలు.**



**?కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 31:** రాష్ట్రంలో రబీ సీజన్‌కు సంబంధించి జరుగుతున్న వరి కొనుగోళ్లపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కేవలం రాజకీయ లబ్ధి కోసమే రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న కొనుగోళ్లపై బురద చల్లడమే ధ్యేయంగా విపక్షాలు కల్లాల వద్దకు వెళ్తూ అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ?ఐదు సీజన్లలోనూ రైతులకు అండగా ఉన్నాం

?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది ఐదవ కొనుగోలు సీజన్ అని మోహన్ రెడ్డి గుర్తుచేశారు. ఈ ఐదు సీజన్లలో ఎప్పుడూ రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకున్నామని తెలిపారు. ఇటీవల లారీల కొరత, రైస్ మిల్లర్ల సమస్య ల వల్ల కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే అయినా, ఎక్కడా కొనుగోలు చేయబోమని ప్రభుత్వం చెప్పలేదన్నారు. గతంలో కేసీఆర్ లాగా "వరి వేస్తే ఉరే" అని మాట్లాడే ప్రభుత్వం తమది కాదని, ఎంత కష్టమైనా కొనుగోలు చేసి వెంట వెంటనే డబ్బులు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు.

?కేంద్రంపై బీజేపీ నాయకులు ఎందుకు పోరాడరు?

?రాష్ట్రంలో 1,50,000 మెట్రిక్ టన్నుల వరి సేకరణ జరుగుతుంటే, కేంద్ర ప్రభుత్వం కేవలం 30 వేల టన్నులు మాత్రమే తిరిగి తీసుకుంటామని చెప్పడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. కనీస మద్దతు ధర నిర్ణయించే కేంద్ర ప్రభుత్వానికి కొనుగోలు చేసే బాధ్యత లేదా అని ప్రశ్నిస్తూ, రాష్ట్ర బీజేపీ నాయకులు కేంద్రంపై పోరాడకుండా రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడటం వారి అనాలోచిత విధానానికి నిదర్శనమన్నారు. "ఆకాశంపై ఉమ్మేస్తే మన ముఖం పైనే పడుతుంది" అని బీజేపీ నాయకులను హెచ్చరించారు.

?మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డికి హితవు

?మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి నాగిరెడ్డిపల్లి మండలంలో కల్లాల వద్దకు వెళ్లి మాట్లాడుతున్న తీరును మోహన్ రెడ్డి తప్పుపట్టారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో రైతులను ఇబ్బంది పెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వాల నిర్వాకం వల్ల రైస్ మిల్లుల గోదాముల్లో స్థలం లేకపోవడంతోనే కొంత ఆలస్యమైందని, మంత్రి సుదర్శన్ రెడ్డి నిరంతరం దీనిపై సమీక్షిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. ప్రశాంత్ రెడ్డి సొంత గ్రామంలో ఆగిపోయిన రైస్ మిల్లును కూడా ప్రభుత్వం స్టోరేజ్ కోసం వాడుకుంటోందని, ఈ విషయం ఆయనకు కనిపించడం లేదా అని నిలదీశారు.

?"రాష్ట్రంలో ఇప్పటికే 95% వరి కొనుగోళ్లు పూర్తయ్యాయి. ఎక్కడో ఒక సెంటర్‌లో చిన్న సమస్య ఉంటే, దాన్నే పెద్దదిగా చూపిస్తూ రాజకీయం చేయడం మానుకోవాలి."

?చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

?రైతాంగానికి కొంత ఇబ్బంది ఎదురైనా.. రాష్ట్రంలో పండిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. బాల్కొండ నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనైనా కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే వెంటనే కాంగ్రెస్ నాయకులకు లేదా అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రాబోయే వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తిగా ముగిస్తామని, రైతు శ్రేయస్సే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని స్పష్టం చేశారు.

?హాజరైన ముఖ్య నాయకులు

?ఈ విలేకరుల సమావేశంలో కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనగిరి భాస్కర్, మాజీ అధ్యక్షులు సుంకేట రవి, మాజీ డీసీసీ తిప్పిరెడ్డి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు సాల్లూరి గణేష్, వివిధ గ్రామాల సర్పంచులు భూమారెడ్డి (కుకునూరు), రాజు (పడగల్), జనార్ధన్ (అక్లూర్), శ్రీనివాస్ (అంక్సపూర్), అలాగే నాయకులు నరేష్, గోపాల్, అరవింద్, బైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీకి ఉప్లూర్ విద్యార్థి 'యెనుగందుల సౌమిత్' ఎంపిక

**పదో తరగతిలో 562 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ.**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సాధించిన విజయంపై సర్వత్రా హర్షం.**

**?కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 31:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న ఉప్లూర్ గ్రామానికి చెందిన విద్యార్థి యెనుగందుల సౌమిత్ నిర్మల్ జిల్లాలోని ప్రతిష్టాత్మక బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యాడు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో సౌమిత్ 562 అత్యుత్తమ మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. శనివారం సాయంత్రం వెల్లడించిన ట్రిపుల్ ఐటీ మొదటి విడత ఎంపిక ఫలితాల్లో సౌమిత్ సీటు సాధించినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి. ?విద్యార్థికి వెల్లువెత్తిన అభినందనలు ?స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివి, గ్రామీణ నేపథ్యం నుండి బాసర ట్రిపుల్ ఐటీకి విద్యార్థి ఎంపికవ్వడం పట్ల స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సౌమిత్ సాధించిన ఈ గొప్ప విజయంపై ఉప్లూర్ గ్రామ సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మల్యాల సుభాష్ గౌడ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

?పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న, ఉపాధ్యాయ బృందం సభ్యులు విద్యార్థిని రూపుదిద్దిన విధానాన్ని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని చెప్పడానికి సౌమిత్ సాధించిన విజయమే నిదర్శనమని వారు పేర్కొన్నారు. తమ కుమారుడు ఉన్నత చదువుల సంస్థకు ఎంపికవ్వడం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు యెనుగందుల నిహారిక - శశిధర్ ఆనందం వ్యక్తం చేశారు.



భవిష్యత్తులో సౌమిత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

**కాంగ్రెస్ రైతులను నమ్మించి గొంతు కోసింది..**

**మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్..**

**నాగిరెడ్డిపేట్,మే 31(ప్రజాజ్యోతి);** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి గొంతు కోసిందని మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ విమర్శించారు.ఆదివారం ఆయన నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం చాలా బాధాకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్నీ కష్టాలేనని, సర్కారు నిర్లక్ష్యంతో ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగడం లేదని విమర్శించారు.ధాన్యం కోనుగోలు కేంద్రాలకు తరలించి రెండు నెలలు గడుస్తున్నా.. నేటికీ సగం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో సరైన ఏర్పాట్లు లేకపోవడం, తూకం ప్రక్రియలో జాప్యం,గన్నీ సంచుల కొరత, చెల్లింపుల ఆలస్యం, అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంట నీటి పాలవడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తక్షణమే తరలించి రైతులకు న్యాయం చేయకపోతే రైతులతో కలిసి రోడ్డెక్కుతామని హెచ్చరించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.వానాకాలం పంటల సాగు కు రైతులు సిద్ధమవ్వాల్సిన సమయం వచ్చిందని.. ఇప్పటికి కూడా.. అటు ధాన్యం పోక, చేతిలో డబ్బులు లేక, విత్తనాలు ఎరువులు కొనలేక, చేసిన అప్పులు కట్టలేక రైతు నానా రకాలుగా అవస్థలు పడుతున్నాడు అన్నారు. రైతులు వరి వేయొద్దు పంటల మార్పిడి చేయాలంటారు, ఏ పంటలు వేయాలి, కచ్చితంగా పంటను కొనుగోలు చేస్తాం,మద్దతు ధర ఎంత ఇస్తామని ప్రభుత్వం నుంచి ఖచ్చితమైన హామీని



ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బోధన్ డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక...





**ప్రజా జ్యోతి బోధన్. మే. 31..** బోధన్ ఆర్టీసీడిపో ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణం లోని మహాలక్ష్మి కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన సమావేశం లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇట్టి సమావేశానికి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సంజీవ్, రీజినల్ ప్రధాన కార్యదర్శి సాయిలు , రీజినల్ మెంబర్ దశరథ్ ల ఆధ్వర్యంలో డిపో అధ్యక్షుడిగా హనీఫుద్దిన్, కార్యదర్శిగా +.చీ గౌడ్, కోశాధికారి గా వీ. గంగారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దీ. పోతా రెడ్డి, గ్యారేజ్ కార్యదర్శి గా సురేష్, మహిళా కార్యదర్శి గా దీ.ూ. రాణి, మహిళ ప్రెసిడెంట్ గా ఙ. కమల లను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి +.చీ. గౌడ్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కొరకు కార్మికులతో కలిసి యాజమాన్యం తో సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బల్క సుమన్ అరెస్ట్ పాలకుల కుట్ర. తగిన మూల్యం చెల్లించక తప్పదు.



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) మే. 31**ఇందల్వాయి మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పాశం కుమార్.. మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్ అరెస్ట్ పాలకుల కుట్రలో భాగమేనని రేవంత్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశంకుమార్ రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఫాసిస్టు పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. బల్క సుమన్ కార్యకర్తల సమావేశంలో తాను మాట్లాడిన తీరు వేరు. పాలకులు క్రెడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ గా మార్చి తనను ద్రోయగా చిత్రకరించడం ఆపరాజస్వామికమని ఆయన అన్నారు. తెలంగాణలో ఆంధ్ర పాలకుల కుట్ర సాగుతుందని రేవంత్ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అడుగుజాడలో నడుస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై ఎన్ని కుట్ల కేసులు పెట్టిన ప్రశ్నిస్తేనే ఉంటారని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా పోచమ్మ బోనాల అండగా జాతర

..అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్న భక్తులు



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి ) మే. 31** ఇందల్వాయి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో పోచమ్మ పండగ సందర్భంగా బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ప్రతి సంవత్సరం లాగే అమ్మవారికి ఆనవాయితీగా బోనాలతో నైవేద్యాలను సమర్పించారు. అనంతరం వనభోజనాలకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ బోనాల పండగను విజయవంతం చేశారు.

## ఆర్మీలో అగ్ని వీర్ ఉద్యోగానికి సెలెక్ట్ అయిన న్యావనంది యువకుడు



**సిరికొండ( ప్రజా జ్యోతి )మే 31** సిరికొండ మండలం న్యావనంది గ్రామానికి చెందిన నాపర్తి గంగాధర్- స్వరూప ల కుమారుడు నా పర్తి విజయ్ తల్లిదండ్రులు దర్జీ వృత్తి చేసుకుంటూ విజయ్ ను చదివించడం జరిగింది తన తండ్రి తండ్రుల కష్టాన్ని గుర్తించి ఆర్మీ ఉద్యోగం సాధించారని ఫస్ట్ టైం లో ఉద్యోగం రాకపోయినా నిరాశ చెందకుండా రెండవసారి ఉద్యోగం సాధించానని ఆయన తెలియజేశారు నేను ఈ ఉద్యోగానికి సాధించడానికి నాకు సహకరించిన నా తల్లిదండ్రులు మరియు గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఆయన తెలిపారు

# జలసాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం

## గోదావరి జలాలు కామారెడ్డికి రావాలి

### జలసాధన సమితి కార్యాచరణ



**కామారెడ్డి ప్రతినిధి మే 31 (ప్రజాజ్యోతి)** రౌండ్ టేబుల్ సమావేశం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక బీఈడీ కళాశాలలో జల సాధన సమితి కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 20, 21, 22 ప్యాకేజీలో భాగంగా 22వ ప్యాకేజీ పనులు సాగటం లేదని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కామారెడ్డి లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 21, 22 ప్యాకేజీలను మార్చినటువంటి కెసిఆర్ ప్రభుత్వం ఎట్లాంటి నిధులు వెచ్చించకుండా తాత్సారం చేసింది. ఇప్పటికే పుష్కర కాలం గడిచిపోయింది.ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా కామారెడ్డి,ఎల్లారెడ్డి ప్రాంత ప్రజలను మోసం చేస్తుందనీ అన్నారు.ఈ సమావేశంలో ప్రధాన వక్తగా మాట్లాడిన రిటైర్డ్ ఇంజనీర్ గోపాల్ కేవలం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో, నిధులు ఇవ్వకపోవడంతో మాత్రమే ఈ ప్రాజెక్టు పనులు సాగటం లేదని 20వ ప్రాధాన్యతగా ఈ ప్రాజెక్టును నిర్ణయించిందని, దాని కోసం ఈ ప్రాంత ప్రజలు ఉద్యమిస్తేనే తప్ప పనులు ప్రారంభం కావని అన్నారు. కేవలం 2000కోట్లతో మాత్రమే పూర్తయ్యే ఈ ప్రాజెక్టును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. వేలాది కోట్ల రూపాయలతో ఇతర ప్రాజెక్టులకు కేటాయించుకుంటున్న ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. అందుకే ఈ ప్రాంత రైతాంగం ప్రభుత్వాలు చేస్తున్న మోసాల నుండి బయటపడి సరైన విధంగా ఉద్యమించాలని తెలియజేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మరొక వక్త రిటైర్డ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ..! మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరున తెలంగాణ డబ్బులు పూర్తిగా తన సొంతంగా వాడుకున్నాడని తన ఫామ్ హౌస్ కు చుట్టుపక్కల ఉన్నటువంటి భూములను కొనుగోలు చేసి ఆ ప్రాంతానికి కాళేశ్వరం నీళ్లు తెచ్చుకున్నాడని తెలియజేశారు. నిర్లక్ష్యంతో ఈ ప్రాంత రైతులు మోసపోతున్నారని దానికి ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాలని, ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలు రైతాంగం మేల్కొని ప్రభుత్వాల పై ఒత్తిడి తీసుకురావాలని తెలియజేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.హన్మండ్లు మాట్లాడుతూ గత 2005 సంవత్సరంలో బిబిపేట చెరువు నుండి నిజామాబాద్ కలెక్టరేట్ వరకు ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించిన నిజామాబాద్ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు, ఈ ప్రాంతానికి గోదావరి జలాలే అత్యంత ప్రాముఖ్యమైనటు వంటి విషయమని 22వ ప్యాకేజీని పూర్తి చేస్తేనే ఈ ప్రాంత రైతులు సుభిక్షంగా ఉంటారని తెలియజేశారు. అధ్యక్ష వర్గం కన్వీనర్ జగన్నాథం మాట్లాడుతూ..! ఒకప్పుడు ఈ ప్రాంతానికి నీళ్లు రావని చెప్పినటువంటి నాయకులు తాగునీరు, సాగునీరు కోసం షబ్బీర్ అలీ చేసిన ప్రయత్నాన్ని అభినందించారనీ అదేవిధంగా ఈ 22వ ప్యాకేజీకి తగిన నిధులు ఏర్పాటు చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కో కన్వీనర్ ఫిరంగి రాజేశ్వరి మాట్లాడారు ఈ ప్రాంత ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, తప్పక ఉద్యమిస్తేనే రైతులు బాగుపడతారని మండల కమిటీలు ఏర్పాటు చేసుకొని ఉద్యమించాలని కోరారు. కన్వీనర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా గోదావరి నీళ్ల కోసం ఉద్యమిస్తున్న ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వెంటనే 22 ప్యాకేజీ పనులు ప్రారంభించాలని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐఎం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా బిఎల్ఎఫ్ నాయకులు సిరిగాద సిద్దరాములు, రిటైర్డ్ హెడ్ మాస్టర్ పీవీఎస్ఎన్ రాజు, కే శ్రీనివాస్. పి ఆంజయ్య, వెంకట లక్ష్మి, అనసూయ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# IIIT బాసర - 2026 ఫలితాల్లో బిబిపేట్ బాయ్స్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ






**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 31** బిబిపేట్ మండల కేంద్రంలోని తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యారంగంలో సరికొత్త చరిత్ర సృష్టించారు. 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక ఐఐఐటీ బాసర మొదటి దశ ప్రవేశాల్లో ఈ పాఠశాలకు చెందిన ఆరుగురు (6) విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. ఐఐఐటీ బాసరకు ఎంపికైన ప్రతిభావంతులు – సాధించిన ఎస్ఎస్సి (గాజ) మార్కులు

| క్రమ సంఖ్య | విద్యార్థి పేరు | సాధించిన ఎస్ఎస్సి మార్కులు |
|---|---|---|
| 1 | చేగుంట్ల ధనుష్ | 570 మార్కులు |
| 2 | దుబ్బొల్ల హర్షిణి | 568 మార్కులు |
| 3 | పూర్ణ చందన | 568 మార్కులు |
| 4 | ఎర్ర హర్షవర్ధన్ | 565 మార్కులు |
| 5 | కప్పెర హర్షిణి | 562 మార్కులు |
| 6 | క్యాథం హేమంత్ | 562 మార్కులు |

లక్ష్యం వైపు నడిపించిన గురువులు, ప్రధానోపాధ్యాయులు మూల రవీంద్రారెడ్డి

ఈ అద్భుత విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మూల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ సంస్థలకు ఏమాత్రం తీసిపోరని మా పిల్లలు నిరూపించారు. విద్యార్థుల నిరంతర కఠిన శ్రమ, పట్టుదల, డిజిటల్ విద్యా వనరుల వినియోగం మరియు ఉపాధ్యాయ బృందం అందించిన అంకితభావంతో కూడిన మార్గదర్శకత్వమే ఈ చారిత్రాత్మక విజయానికి మూలస్తంభాలు" అని కొనియాడారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ దాత శ్రీ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి అమోఘము అని ఉపాధ్యాయులను కొనియాడారు.

పాఠశాల అత్యాధునిక భవన నిర్మాణ దాత శ్రీ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ఈ ఘనత సాధించిన ఆరుగురు విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి వసతులు, సరైన విద్యా అవకాశాలు కల్పిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని ఈ రోజు రుజువైంది. నా తల్లిదండ్రుల పేరిట నిర్మించిన ఈ సరస్వతీ నిలయం నుండి ఇంతమంది ప్రతిభావంతులు ఐఐఐటీ బాసరకు ఎంపిక కావడం నాకు అత్యంత సంతోషాన్ని, గర్వాన్ని ఇస్తోంది. ఈ విజయ ప్రస్థానం ఇక్కడితో ఆగకూడదు అని విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని విద్యార్థులను కొని ఆడారు.

పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ (గాజా) చైర్మన్ శ్రీమతి సదాల స్రవంతి గారు విద్యార్థులకు, వారికి నిరంతరం అండగా నిలిచిన తల్లిదండ్రులకు మరియు ప్రతిభను వెలికితీసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ, ఒకే విద్యా సంవత్సరంలో ఆరుగురు విద్యార్థులు ఐఐఐటీ సీట్లు సాధించడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాధికారులు మరియు బిబిపేట్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# IIIT బాసర ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

## 2026 ఫలితాల్లో విద్యార్థుల ప్రభంజనం

### ప్రిన్సిపల్ రాజారెడ్డి వెల్లడి









**సదాశివనగర్, మే 31 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు సరికొత్త చరిత్ర సృష్టించారు 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక బాసర ఐఐటి మొదటి దశ ప్రవేశాల్లో 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఇటీవల వెలువడిన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ కి ఎంపికైనందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఆకుల సంజన. ఆకుల నయనశ్రీ. స్మితస్త్రీ. భార్గవి. భవిష్య చౌహాన్. ప్రణితి. ప్రణవి. సంజన. భరత్. బాలాజీ. భైరవరెడ్డి. సాత్విక. నవీన్. ఎంపికయ్యారన్నారు. ఇంటిదైనా విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కీర్తన. గ్రామ సర్పంచ్ వంకాయల శిరీష-రవి విద్యార్థులను అభినందించారు.

# గ్రామం అమ్మవారి దయతో సస్యశ్యామలంగా ఉండాలి

...సర్పంచ్ లోకాని గంగామణి గంగారం



**ఇందల్వాయి, (ప్రజా జ్యోతి ) మే. 31** ఇందల్వాయి గ్రామంలో పోచమ్మ బోనాల పండుగలు గ్రామ అభివృద్ధి కమిటీ,గ్రామ సర్పంచ్,గ్రామస్తుల ఆధ్వర్యంలో భారీగా తప్పు చెప్పులతో కోలాటాలతో బోనాలతో అమ్మవారికి మొక్కలు తీర్చుకున్న తీర్చుకుందాం అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ లోకల్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో గ్రామం అంతా షర్షశ్యామలంగా ఉండాలని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్,మాజీ సర్పంచులు ,మాజీ ఎంపీటీసీలు మాజీ డైరెక్టర్లు,మాజీ వి డి సి చైర్మన్ లు, నూతన గ్రామ పాలకవర్గ వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు భక్తులు,తదితరులు బారు సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

30 రోజులపాటు పోలీస్ యాక్ట్ అమలు






**కామారెడ్డి ప్రతినిధి మే 31 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూన్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐ.పి.ఎస్ తెలపడం జరిగింది. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు.కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# భూ తగాదాల మధ్య లింగాపూర్ వాసి హత్య




**కామారెడ్డి టౌన్ మే 31 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి శివారులోని లింగాపూర్ గ్రామనివాసి రాజిరెడ్డి హత్య విషయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి శివారులోని లింగాపూర్ గ్రామానికి చెందిన బండారి రంజిత్ తన తండ్రి బండారి రాజారెడ్డి కనిపించడం లేదని, అదే గ్రామానికి చెందిన మంచాల ఎల్లయ్యకు తన తండ్రికి పాత తగాధాలు కలవని తన తండ్రి కనిపించడం పోవడానికి వారే కారణమని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై రంజిత్, సిఐ శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రణీత్ ఎల్లయ్యలను అదుపులోకి తీసుకొని విచారించగా వారు భూ తగాదాలను మనసులో పెట్టుకొని బండారి రాజారెడ్డిని ముందస్తు పథకం ప్రకారం తమ ఇంటి వెనకాల ఉన్న పశువుల కొట్టం వద్దకు పిలిపించుకొని ఇనుపరాడుతో మెడ వెనుక దాడి చేసి ఇద్దరు కలిసి రాజారెడ్డి గొంతు నులుపగా అక్కడక్కడే మరణించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. అనంతరం నిందితులు ఇద్దరు కలిసి మృతదేహాన్ని లింగాపూర్ గ్రామ శివారులో యాదవ రెడ్డికి చెందిన సమీపంలో ఉన్న నీరులేని పాడు బావి వద్దకు తీసుకెళ్లి గుంత తవ్వి పాతిపెట్టి హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. కామారెడ్డి డి.ఎస్.పి మధుసూదన్ ఆధ్వర్యంలో ఆ స్థలానికి వెళ్లి శవాన్ని మట్టి నుండి వెలికి తీసి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు అప్పగించారు.ఈ కేసు చేదనలో రూరల్ సిఐ శ్రీధర్ గౌడ్, ఎస్ ఐ రంజిత్, భువనేశ్వర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెలలు నిండక ముందే జన్మించిన శిశువుకు ప్రాణం పోసిన వైద్యులు

అంబులెన్స్ సిబ్బంది సేవలకు ప్రశంసలు

**కామారెడ్డి, రూరల్ మే 31 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలలు నిండక ముందే జన్మించిన ఓ నవజాత మగ శిశువు ప్రాణాలను వైద్యులు, 108 అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తత, సేవాభావంతో కాపాడిన ఘటన హృదయాలను హత్తుకుంటోంది. ప్రభుత్వ వైద్య సేవలు, అత్యవసర వైద్య సిబ్బంది సమయస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిన ఈ ఘటన ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పల్వంచ మండలం భవానిపేట గ్రామానికి చెందిన గీద మానస తన మూడవ కాన్పులో నెలలు నిండక ముందే ఓ మగ శిశువుకు జన్మనిచ్చింది. అయితే జన్మించిన వెంటనే శిశువు పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. శిశువు నిర్జీవ స్థితిలో ఉండటంతో పాటు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, శరీర బరువు కూడా చాలా తక్కువగా ఉండింది. సాధారణంగా పుట్టిన వెంటనే ఏడవాల్సిన శిశువు ఎలాంటి స్పందన చూపకపోవడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. వెంటనే స్పందించిన కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పిల్లల వైద్యులు శిశువుకు అత్యవసర చికిత్స అందించారు. శ్వాస సక్రమంగా అందేలా పలు వైద్య చర్యలు చేపట్టి శిశువును సాధారణ స్థితికి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించారు. అయినప్పటికీ శిశువు ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడకపోవడంతో మెరుగైన వైద్య సేవల కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. శిశువును నిజామాబాద్‌కు తరలించే సమయంలో 108 అంబులెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈ ఏం టి ) కృష్ణస్వామి అసాధారణ సేవా దృక్పథాన్ని ప్రదర్శించారు. కామారెడ్డి నుంచి నిజామాబాద్ వరకు సుదీర్ఘ ప్రయాణంలో ఒక్క క్షణం కూడా నిర్లక్ష్యం చేయకుండా శిశువుకు నిరంతరంగా ఆక్సిజన్ అందించారు. అంతేకాకుండా అంబు బ్యాగ్ ద్వారా కృత్రిమ శ్వాసను కొనసాగిస్తూ, అవసరమైన ఐవీ ద్రావణాలను అందిస్తూ శిశువు ప్రాణాలను కాపాడేందుకు నిరంతరాయంగా శ్రమించారు. అంబులెన్స్‌లో ఏర్పాటు చేసిన ఇంక్యుబేటర్‌లో శిశువును అత్యంత జాగ్రత్తగా ఉంచి ప్రయాణమంతా వైద్య పర్యవేక్షణ కొనసాగించారు. శిశువు పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ అత్యవసర వైద్య సేవలు అందించడం వల్లే అతడిని సురక్షితంగా నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం సాధ్యమైందని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. అంబులెన్స్ పైలట్ సుదర్శన్ గౌడ్ కూడా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారు. ట్రాఫిక్, రహదారి పరిస్థితులను అధిగమిస్తూ






అత్యంత వేగంగా, అదే సమయంలో సురక్షితంగా అంబులెన్స్‌ను నడిపి శిశువును సమయానికి ఆసుపత్రికి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఏం టి కృష్ణస్వామి, పైలట్ సుదర్శన్ గౌడ్ సమన్వయంతో పనిచేయడం వల్లే శిశువు ప్రాణాలకు భరోసా లభించిందని పలువురు అభిప్రాయపడ్డారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువును వెంటనే వైద్యుల పర్యవేక్షణలో చేర్చి చికిత్స ప్రారంభించారు. ప్రస్తుతం శిశువు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు సమాచారం. తమ బిడ్డకు సకాలంలో వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి బయటపడేలా చేసిన కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, 108 అంబులెన్స్ సిబ్బందికి శిశువు తండ్రి సంతోష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో తమ బిడ్డకు అండగా నిలిచి సేవలు అందించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న వైద్యులు, 108 అంబులెన్స్ సిబ్బంది ఎంతో అంకితభావంతో ప్రజలకు సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నవజాత శిశువుకు సకాలంలో చికిత్స అందించి ఆశాకిరణంగా నిలిచిన ఈ ఏం టి కృష్ణస్వామి, పైలట్ సుదర్శన్ గౌడ్, వైద్య బృందం సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.
ప్రాణాలకంటే విలువైనది మరొకటి లేదని, అలాంటి సమయంలో వైద్యులు మరియు అత్యవసర సిబ్బంది చూపిన మానవత్వం, సేవాభావం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు ప్రశంసించారు. ఈ ఘటన ప్రభుత్వ వైద్య సేవల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ఉగ్రవాయి గ్రామంలో "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమం

చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యపై విస్తృత అవగాహన
జూన్ 1 నుంచి 12 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు
రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు పిలుపు

**కామారెడ్డి రూరల్, మే 31 (ప్రజా జ్యోతి):** మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "అమ్మ మాట -- అంగన్వాడి బాట" కార్యక్రమం

కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన అంగన్వాడి టీచర్లు, ఆయాలు, సిబ్బంది, మహిళలు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధి, గర్భిణీలు మరియు బాలింతల ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం ప్రాముఖ్యత, ప్రీ-స్కూల్ విద్య, బాలల హక్కులు, పరిశుభ్రత మరియు అంగన్వాడి కేంద్రాల సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.
కార్యక్రమంలో భాగంగా ఉగ్రవాయి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు, సిబ్బంది, మహిళలు, చిన్నారులు చేతుల్లో బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని గ్రామమంతా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీ సందర్భంగా "ప్రతి చిన్నారి అంగన్వాడికి -- ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు", "పోషకాహారమే పిల్లల బలానికి మూలం", "బాలల భవిష్యత్తు కోసం అంగన్వాడి బాట", "అమ్మ ఆరోగ్యం బిడ్డ భవిష్యత్తు", "ప్రతి ఇంటి నుంచి ప్రతి చిన్నారి అంగన్వాడికి" వంటి నినాదాలు మారుమోగాయి.
గ్రామ ప్రజలు కూడా ర్యాలీకి విశేష స్పందన తెలియజేసి అంగన్వాడి కేంద్రాల సేవల గురించి తెలుసుకోవడానికి ఆసక్తి చూపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అంగన్వాడి సిబ్బంది ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, టీకాలు, విద్యా కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో తొలి ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ దశలో పిల్లలకు సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, విద్య అందించడం ద్వారా వారి భవిష్యత్తును మరింత మెరుగ్గా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు ప్రతి అర్హ



కుటుంబానికి చేరేలా అంగన్వాడి సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు కేవలం పౌష్టికాహారం పంపిణీ చేసే కేంద్రాలు మాత్రమే కాకుండా చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక మరియు విద్యా వికాసానికి పునాదిగా నిలుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఆటల ద్వారా విద్య, కథలు, పాటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పిల్లలలో నేర్చుకునే ఆసక్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. పిల్లలు పాఠశాల విద్యకు సిద్ధమయ్యేలా అంగన్వాడి కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.
రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారిని అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పిల్లలు చిన్న వయస్సులోనే అంగన్వాడి కేంద్రాలకు హాజరవడం ద్వారా వారి ఆరోగ్యం, క్రమశిక్షణ, అభ్యాస నైపుణ్యాలు మెరుగుపడతాయని వివరించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
గర్భిణీలు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలు వినియోగించాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించాలని తెలిపారు. తొలి ఆరు నెలల వరకు పూర్తిగా తల్లిపాలే శిశువుకు అందించాలని వివరించారు. అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, పిల్లల పెంపకం, సమతుల్య ఆహారం, బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు కార్యక్రమానికి మంచి స్పందన తెలియజేస్తూ అంగన్వాడి సేవలను మరింతగా వినియోగించుకుంటామని తెలిపారు. అధికారులు మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు మండలంలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో "అమ్మ మాట -- అంగన్వాడి బాట" కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల నమోదును పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్లు, పాలు, ఆరోగ్య పరీక్షలు, బరువు కొలతలు, టీకాలు, ప్రీ-స్కూల్ విద్య తదితర సేవల గురించి వివరించి ప్రతి కుటుంబం వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు విజయవంతం కావాలంటే తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజతో పాటు కామారెడ్డి మండల పరిధిలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అంగన్వాడి సిబ్బంది సేవలను గ్రామ ప్రజలు అభినందిస్తూ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు. "అమ్మ మాట -- అంగన్వాడి బాట" కార్యక్రమం ద్వారా అంగన్వాడి కేంద్రాల ప్రాముఖ్యతపై గ్రామ ప్రజల్లో విశేష చైతన్యం ఏర్పడిందని, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభివృద్ధి, మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం గ్రామంలో అవగాహనతో పాటు చిన్నారుల భవిష్యత్తుపై తల్లిదండ్రుల్లో మరింత బాధ్యతను పెంపొందించిందని వారు పేర్కొన్నారు.

## ఇస్రోజీవాడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు కార్యక్రమం

లబ్ధిదారుల కల సాకారం దిశగా మరో ముందడుగు
పాల్గొన్న సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి




**కామారెడ్డి రూరల్, మే 31 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఈ రోజు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఎంపికైన లబ్ధిదారుల ఇంటి స్థలాల వద్ద ముగ్గులు వేసి, గృహ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ పేద, నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరితగతిన ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఎంతో మేలు చేస్తాయని, గ్రామంలో ఎంపికైన లబ్ధిదారులందరికీ పథకం ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గృహ నిర్మాణ పనులను చేపట్టి, అందుతున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గృహ నిర్మాణ ప్రక్రియకు సంబంధించిన వివరాలను లబ్ధిదారులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు కార్యక్రమం నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. లబ్ధిదారులు తమకు సొంత ఇంటి కల నెరవేరుతున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో గృహ నిర్మాణ పనులు వేగంగా పూర్తి కావాలని, ప్రతి కుటుంబం సంతోషంగా నివసించేలా అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు మంత్రి పొన్నం ప్రభాకర్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఆర్టీసీ బస్ డిపో పనులను వేగవంతం చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రతిపాదిత బస్ డిపో స్థలాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయ రమణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ విజయ రమణారావు, సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేశారని తెలిపారు. బస్ డిపో పనులు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం వాటిని వేగవంతం చేసి త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలకు బస్సు కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనే డిమాండ్ పెరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్టీసీ బస్సుల కొనుగోలు ప్రక్రియ కూడా కొనసాగుతోందని, ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్మికులకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో ఐదుగురు మంత్రులు, సీనియర్ అధికారులు, 40 మంది ఆర్టీసీ ప్రతినిధులతో చర్చలు జరిపి కార్మికులకు 11 శాతం పీఆర్సీ మంజూరు చేసినట్లు తెలిపారు.ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నామని, ఎన్నికైన ప్రతినిధులతో చర్చించి భవిష్యత్తులో ఆర్టీసీ విలీన ప్రక్రియను చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.విలీన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, అడ్డంకులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కార్మికులు అనవసర ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృధికి కృషి గండ్ర యాదగిరి రావు

**రాజన్న సిరిసిల్ల :** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి సహకారం అందిస్తాం అని నవతేజ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ చైర్మన్ గండ్ర యాదగిరి రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి స్వామివారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మాణం చేశారని, ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. కోరుట్లపేట గ్రామశాఖ అధ్యక్షుడు లోకుర్తి బాలమల్లు, ఆలయ నిర్వాహకులు చిదుగు గోవర్ధన్ గౌడ్, సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పల్లకిలో స్వామి వారి ఉత్సవ మూర్తులకు వైభవంగా గిరి ప్రదక్షణ..!

**తంగళ్లపల్లి, మే 31:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు విశేష పూజలు చేశారు. ప్రత్యేక అలంకరణ , స్వామివారి ఉత్సవ మూర్తులకు పల్లకిలో గిరిప్రదక్షిణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూజారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు

# కన్నల్, తాడ్వాయి, కృష్ణాజివాడి గ్రామాల్లో గ్రామదేవతలకు బోనాలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన గ్రామస్తులు**

**గ్రామ సుభిక్షం, పాడిపంటల సమృద్ధి, మంచి వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు**



**కామారెడ్డి రూరల్ మే 31 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని కన్నల్, తాడ్వాయి, కృష్ణాజివాడి తదితర గ్రామాల్లో గ్రామదేవతలైన నల్లపోచమ్మ, నాయకమ్మ, ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ అమ్మవార్లకు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలన్నీ ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాల పండుగ గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి భావనకు ప్రతీకగా నిలుస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు నెరవేరిన భక్తులు ప్రత్యేక బోనాలు సమర్పించి తమ కృతజ్ఞతను తెలియజేశారు.

ఈ సందర్భంగా మహిళలు కొత్త కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా అలంకరించి, వాటిలో అన్నం, పాలు, బెల్లంతో నైవేద్యం సిద్ధం చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి, తలపై బోనాలు మోసుకుంటూ డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా గ్రామ దేవాలయాలకు చేరుకున్నారు. గ్రామ వీధులన్నీ భక్తి గీతాలు, జైజై ధ్వనులతో మారుమోగాయి. అమ్మవారికి బోనాలతో పాటు పట్టు వస్త్రాలు, గాజులు, కొబ్బరికాయలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో శాంతి, సుభిక్షం నెలకొనాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద వృద్ధి చెందాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక మొక్కులు చెల్లించారు. బోనాల ఉత్సవాల్లో పోతరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాల మోత, పోతరాజుల నృత్యాలు, శివసత్తుల ఆటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళారూపాలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను విజయవంతం చేశారు.

గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామదేవతల ఆశీస్సులతోనే గ్రామాల్లో శాంతి, సుభిక్షాలు నెలకొంటాయని విశ్వసిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని, ఈ వేడుకలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాల్లో ప్రత్యేక పూజలు, హారతులు, భజనలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతల అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, వ్యవసాయంలో సమృద్ధి కలగాలని, గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని భక్తులు ప్రార్థించారు.

# ఉద్యోగుల వేతనాల నుంచి 1.5 శాతం బలవంతపు మినహాయింపును వెంటనే రద్దు చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతల లింగం డిమాండ్



**కామారెడ్డి, రూరల్ మే 31 (ప్రజా జ్యోతి):** ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) అమలు విషయంలో స్పష్టమైన విధివిధానాలు రూపొందించకుండా ఉద్యోగుల మే నెల వేతనాల నుంచి 1.5 శాతం మొత్తాన్ని బలవంతంగా మినహాయించడం తీవ్ర అన్యాయమని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) కామారెడ్డి జిల్లా శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఉద్యోగుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, కనీస సమాచారం ఇవ్వకుండా వేతనాల్లో కోత విధించడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతల లింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ పేరుతో మే నెల వేతనాల నుంచి 1.5 శాతం మొత్తాన్ని మినహాయిస్తూ పేస్లిప్‌లు జారీ చేయడం ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు దారితీసిందన్నారు. ఉద్యోగులకు సంబంధించిన సంక్షేమ పథకం అమలు చేసే ముందు దాని విధివిధానాలు, నిబంధనలు, అమలు పద్ధతి, సేవలు అందించే ఆసుపత్రుల వివరాలు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే ప్రభుత్వం ఈ అంశాల్లో ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈహెచ్ఎస్ పథకం కింద రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు సేవలు అందిస్తాయో ఇప్పటివరకు స్పష్టమైన సమాచారం లేదన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడ చికిత్స పొందాలి, పథకం ద్వారా ఎంత వరకు ఖర్చు భరిస్తారు, నగదు రహిత వైద్య సేవలు అందుబాటులో ఉంటాయా లేదా అనే విషయాల్లో ప్రభుత్వం ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేయలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా భార్యాభర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న సందర్భాల్లో, తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగులుగా ఉన్న కుటుంబాల్లో వేతన మినహాయింపులు ఎలా ఉండాలి అనే విషయంపై కూడా ఎలాంటి నిబంధనలు లేవన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగుల నుంచి విడివిడిగా మినహాయింపులు చేయడం వల్ల ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేయకుండానే, వారి సమ్మతి తీసుకోకుండానే వేతనాల నుంచి కోత విధించడం చట్టబద్ధతపై కూడా సందేహాలు కలిగిస్తోందన్నారు. ఉద్యోగుల సంక్షేమం పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా ఉండాలని, కానీ ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు ఉద్యోగుల్లో అసంతృప్తి పెంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగుల నుంచి మినహాయించిన 1.5 శాతం మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని టీపీటీఎఫ్ డిమాండ్ చేసింది. ఆరోగ్య పథకానికి సంబంధించి పూర్తి విధివిధానాలు, నిబంధనలు, అమలు వ్యవస్థ, ఆసుపత్రుల జాబితా, హెల్త్ కార్డుల జారీ వంటి అంశాలపై స్పష్టత ఇచ్చిన తర్వాత మాత్రమే ఏవైనా మినహాయింపులు చేపట్టాలని సూచించింది.

లేనిపక్షంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ ప్రకటనలో టీపీటీఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల లింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని వారు కోరారు.

# సమస్యలను ప్రస్తావించండి .. వ్యక్తిగత దూషణలు సరికాదు

**ఎల్లారెడ్డి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమ్**

**నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్**



**నాగిరెడ్డిపేట్,మే 31(ప్రజాజ్యోతి);** రైతులు ఎదుర్కొంటున్న కొనుగోళ్లలో ఏదైనా సమస్యలు, ప్రస్తావిస్తే స్వాగతిస్తాం కానీ విచక్షణ కోల్పోయి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుపై మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత దూషణలు చేస్తే సహించబోమని నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యాసంగి పంట సాగులో పంట దిగుబడి అధికంగా రావడం వల్ల కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత ఉండడంతో కొనుగోలు ప్రక్రియ కొంత జాప్యం జరిగిందని,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు రైస్ మిల్లర్ల యజమాన్యం, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎక్కడ కొనుగోలలో జాప్యం జరగకూడదని తెలిపారన్నారు.కానీ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ధాన్యం కొనుగోళ్లలో ఏదైనా సమస్యలు ప్రస్తావించండి కానీ ఎమ్మెల్యేపై వ్యక్తిగత దూషణలు సరికాదని అది ఆయన విజ్ఞతకి వదిలేస్తున్నామని హెచ్చరించారు. రాష్ట్రంలో మొక్కల కొనుకోలు కేంద్రం ఎక్కడాలేదని,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చొరవతో నియోజకవర్గంలో మొక్కల కొనుగోలు కేంద్రం, జొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన ఘనత ఎమ్మెల్యే మదన్ మోహన్,కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోళ్లలో ఎమ్మెల్యే మదన్ మోహన్ అధికారులతో,నాయకులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని వారు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పతంలో దూసుకోపోతుందని దాన్ని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు చేస్తున్నారని ఏద్దేవా చేశారు. గతంలో మీ నాయకత్వంలో ఎల్లారెడ్డిలో ఏం అభివృద్ధి జరిగిందో మాకు తెలుసునని అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని హెచ్చరించారు. మంజీరా పరివాక ప్రాంతంలోని రైతులు భారీ వర్షాలు కురిస్తే పంట మునిగిపోయే పరిస్థితి ఉండడంతో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు రైతుల కోసం తాత్కాలికంగా పరిష్కారం కాకుండా,శాశ్వత పరిష్కారం కోసం 2 కోట్ల రూపాయలు మంజూరు చేయించారాని,వాటి మారమ్మత్తు పనులుకూడా ఇప్పటికే ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే పై అనుచిత వాక్యాలు చేసే స్థాయి మీదికాదని

ఇకనైనా అభివృద్ధిని స్వాగదించండి అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ ఇమాం,నాగిరెడ్డిపేట్ గ్రామా సర్పంచ్ మన్నే వెంకటి, గోపాల్పేట్ గ్రామ ఉపసర్పంచ్ గులాం హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సుధాకర్, నాయకులు దత్తు, సాయాగౌడ్,రాజు,సాయికుమార్ తైతరలో పాల్గొన్నారు.

**బిచ్కుంద మున్సిపాలిటీగా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు మాత్రం రోజురోజుకూ అధ్వాన్నంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**



**బిచ్కుంద (ప్రజాజ్యోతి )31** మే బిచ్కుంద మున్సిపాలిటీగా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు మాత్రం రోజురోజుకూ అధ్వాన్నంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, కాలువల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో మురుగు నీరు రోడ్లపై బహిరంగంగా పారుతుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. కొన్ని ప్రాంతాల్లో మురుగు కాలువలు లేకపోగా, ఉన్న కాలువలు చెత్తాచెదారంతో మూసుకుపోవడంతో మురుగు నీరు నేరుగా రహదారులపైకి చేరి నిల్వ ఉంటోంది. దీంతో దోమలు, ఈగలు విపరీతంగాపెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయి. అదేవిధంగా కాలనీల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోవడంతో పందులు, వీధి జంతువులు సంచరిస్తూ పరిసరాలను మరింత అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. ప్రజలు నిత్యం దుర్వాసన, అస్వచ్ఛత మధ్య జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. పట్టణంలోని ప్రధాన కూడలి అయిన మిషన్ కల్లాలి చౌరస్తా, జూనియర్ సివిల్ కోర్టు కార్యాలయం పరిసర ప్రాంతాల్లో కూడా మురుగు కాలువలు చెత్తతో నిండిపోయాయి.అధికార కార్యాలయాల సమీపంలోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం మున్సిపల్ యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య సమస్యలపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. మురుగు కాలువలు లేని ప్రాంతాల్లో వెంటనే కొత్త కాలువలను నిర్మించడంతో పాటు, ఇప్పటికే ఉన్న కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పారుదల వ్యవస్థను మెరుగుపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టి చెత్తనుక్రమం తప్పకుండా తొలగించాలని కోరుతున్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ యంత్రాంగం తక్షణమే స్పందించి పారిశుద్ధ్య పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా బిచ్కుంద మున్సిపాలిటీ అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచిచూడాల్సి ఉంది.

## నేడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్యటన

ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



**రామారెడ్డి మే 31 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పలు గ్రామాలను సోమవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు పర్యటిస్తారని స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలపడం జరిగింది. రామారెడ్డి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహాల పర్యవేక్షణ, తదుపరి అభివృద్ధి సంక్షేమాలపై సమీక్ష, వివిధ అంశాలపై కార్యాచరణ సమీక్ష నిర్వహిస్తారని కాంగ్రెస్ మండల, గ్రామ కార్యకర్తలు తెలపడం జరిగింది.

## ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థికి ఆర్థిక సహాయం



**నాగిరెడ్డిపేట్, మే31(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని చీనూర్ గ్రామానికి చెందిన రంగి శ్రీదీప్ ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన సందర్భంగా గోపాలపేట్ గ్రామా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దత్తు శుభాకాంక్షలు తెలిపి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ట్రిపుల్ ఐటీ సీటు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ గ్రామ ఉపసర్పంచ్ గులాం హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పి ఏ సి ఎస్ కామారెడ్డి ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి జనుము విత్తనాల పంపిణీ

**నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులే లక్ష్యం**

**ముందస్తు బుకింగ్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచన**

**కామారెడ్డి, రూరల్ మే 31: ప్రజా జ్యోతి** రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించేందుకు అన్ని చర్యలు చేపడుతోందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన జనుము విత్తనాలను అందించేందుకు పి ఏ సి ఎస్ కామారెడ్డి ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీ నుంచి ప్రత్యేక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

వ్యవసాయం మన దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న తరుణంలో రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలంటే నాణ్యమైన విత్తనాల వినియోగం అత్యంత కీలకమని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు ధృవీకరించిన నాణ్యమైన జనుము విత్తనాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు విస్తీర్ణం పెంచడం, రైతులకు మెరుగైన దిగుబడులు అందించడం, సాగు వ్యయాన్ని తగ్గించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు సకాలంలో విత్తనాలు పొందడం ద్వారా వర్షాకాలం ప్రారంభమైన వెంటనే సాగు పనులు చేపట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

అధికారుల వివరాల ప్రకారం చిన్నమల్లారెడ్డి కేంద్రానికి 75 బస్తాలు, గర్గుల్ కేంద్రానికి 75 బస్తాలు, కామారెడ్డి కేంద్రానికి 100 బస్తాలు కేటాయించారు. మొత్తం 250 బస్తాల జనుము విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచారు. రైతుల నుంచి అధిక డిమాండ్ వస్తే అదనపు బస్తాల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు.

రైతులు తమకు సమీపంలోని శాబ్దీపూర్ రైతు వేదిక, క్యాసంపల్లి రైతు వేదిక, ఇస్రోజీవాడి రైతు వేదిక, చిన్నమల్లారెడ్డి రైతు వేదికలలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద జూన్ 1వ తేదీ ఉదయం 8.30 గంటల నుంచి బుకింగ్ చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ముందుగా బుకింగ్ చేసుకున్న రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.

జనుము విత్తనం ఒక్కో బస్తా ధర రూ.3,110గా నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు బుకింగ్ సమయంలో పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్ తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. అవసరమైన పత్రాలు పూర్తి స్థాయిలో ఉన్న రైతులకు మాత్రమే విత్తనాల పంపిణీ చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ జనుము పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, సరైన సాగు పద్ధతులు పాటిస్తే రైతులు అధిక ఆదాయం పొందే అవకాశముందని తెలిపారు.

పంటల మార్పిడి విధానంలో జనుము సాగు కీలక పాత్ర పోషిస్తుందని, భూసారాన్ని కాపాడటంలో కూడా ఈ పంట ఉపయోగపడుతుందని వివరించారు. ఇటీవలి కాలంలో వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని అధికారులు సూచించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న సూచనలు, సలహాలు పాటించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. రైతులు నకిలీ విత్తనాలకు దూరంగా ఉండి ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలనే వినియోగించాలని కోరారు. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీ కార్యక్రమాలు, సాంకేతిక సేవలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. రైతు వేదికల ద్వారా రైతులకు సాగు సలహాలు, పంటల నిర్వహణ, తెగుళ్ల నివారణ చర్యలపై కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు లు తేజస్విని, దేవేంద్ర మాట్లాడుతూ రైతులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే బుకింగ్ చేసుకోవాలని సూచించారు. విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

రైతులు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న నాణ్యమైన జనుము విత్తనాలను పొందాలని, వాటిని వినియోగించి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని అధికారులు ఆకాంక్షించారు.

# ఈహెచ్‌ఎస్ పేరుతో మే నెల జీతాల్లో 1.5 శాతం కోత అన్యాయం

**విధివిధానాలు ఖరారు కాకముందే వేతనాల్లో మినహాయింపులు సరికాదు**

**ఉద్యోగుల ఆందోళనలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి**

**టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి రూప్ సింగ్**




**కామారెడ్డి రూరల్, మే 31 (ప్రజాజ్యోతి):** ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్) అమలుకు సంబంధించిన పూర్తి విధివిధానాలు ఖరారు కాకముందే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5 శాతం చందా పేరిట కోత విధించడం అన్యాయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) కామారెడ్డి జిల్లా కోశాధికారి రూప్ సింగ్ తీవ్రంగా ఖండించారు. ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి సంబంధించిన కీలకమైన ఆరోగ్య పథకం విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు, నిబంధనలు లేకుండానే వేతనాల్లో మినహాయింపులు చేపట్టడం ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో రూప్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన ఉద్యోగుల ఆరోగ్య పథకానికి సంబంధించి ఇప్పటి వరకు పలు కీలక అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. ఈహెచ్‌ఎస్ కింద సేవలు అందించే ఆస్పత్రులతో ఒప్పందాలు కుదరలేదని, చికిత్సల కోసం అమలు చేయాల్సిన ప్యాకేజీ రేట్లు ఖరారు కాలేదని, ఉద్యోగులు మరియు పెన్షనర్లకు జారీ చేయాల్సిన డిజిటల్ హెల్త్ కార్డుల ప్రక్రియ కూడా పూర్తి కాలేదని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగుల జీతాల నుంచి చందా పేరిట నేరుగా మినహాయింపులు చేయడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈహెచ్‌ఎస్ అమలుకు సంబంధించి 1.5 శాతం చందా వసూలు చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించినప్పటికీ, దానికి సంబంధించిన స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) ఇంకా వెలువడలేదని రూప్ సింగ్ తెలిపారు. ఉద్యోగ సంఘాలు పలు సందర్భాల్లో ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ అధికారులను సంప్రదించినప్పుడు పూర్తి మార్గదర్శకాలు త్వరలో జారీ చేస్తామని చెప్పారని, అయితే ఆ మార్గదర్శకాలు విడుదల కాకముందే వేతనాల్లో కోతలు విధించడం అధికార యంత్రాంగం అత్యుత్సాహానికి నిదర్శనమని విమర్శించారు.

ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయడానికి ప్రభుత్వం ఐఎఫ్‌ఎంఐఎస్ (ఐ ఎఫ్ ఎం ఐ ఎస్) వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినప్పటికీ, ఆ ప్రక్రియ కూడా పూర్తిస్థాయిలో పారదర్శకంగా జరగలేదని పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల వివరాల నమోదు గడువు ముగిసే వరకు వెబ్‌సైట్‌లో మార్పులు, సాంకేతిక సమస్యలు కొనసాగాయని, చాలా మంది ఉద్యోగులు పూర్తి వివరాలు నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఉద్యోగుల నుంచి పూర్తి సమాచారం సేకరించకుండానే చందా కోతలు విధించడం తగదన్నారు. పాత ఈహెచ్‌ఎస్ విధానంలో భార్యాభర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు లేదా పెన్షనర్లు అయితే ఒక్కరి నుంచే చందా వసూలు చేసే విధానం అమలులో ఉండేదని రూప్ సింగ్ గుర్తుచేశారు. ప్రస్తుతం మాత్రం భార్యాభర్తలిద్దరి వేతనాల నుంచి కూడా మినహాయింపులు చేసినట్లు ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని, దీంతో ఉద్యోగుల్లో గందరగోళం నెలకొందన్నారు. అలాగే ఆధారిత కుటుంబ సభ్యుల అర్హతల విషయంలోనూ ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయలేదన్నారు. పెళ్లి కాని కుమార్తెలు, నిరుద్యోగ కుమారులు, వికలాంగులు, వృద్ధ తల్లిదండ్రులు వంటి ఆధారితుల విషయంలో ఏ నిబంధనలు అమలు చేస్తారో ప్రభుత్వం ప్రకటించాల్సి ఉందని చెప్పారు. ఇలాంటి కీలక అంశాలపై స్పష్టత లేకపోవడం వల్ల భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశముందని హెచ్చరించారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని రూప్ సింగ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ సేవల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్నారని, వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవల ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్య పథకాన్ని బలోపేతం చేయడానికి ఉద్యోగ సంఘాలు కూడా సహకరించేందుకు సిద్ధంగానే ఉన్నాయని తెలిపారు. అయితే ఉద్యోగుల అభిప్రాయాలు, సూచనలు పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరైన విధానం కాదన్నారు. ప్రస్తుతం ఉద్యోగులు, పెన్షనర్లలో నెలకొన్న అనేక సందేహాలను ప్రభుత్వం వెంటనే నివృత్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆస్పత్రుల ఎంపిక, చికిత్సల పరిధి, ప్యాకేజీ రేట్లు, డిజిటల్ హెల్త్ కార్డుల జారీ, కుటుంబ సభ్యుల అర్హత, చందా వసూళ్ల విధానం వంటి అన్ని అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిన తర్వాతే చందా కోతలు అమలు చేయాలని కోరారు. అప్పటి వరకు ఉద్యోగుల మే నెల వేతనాల నుంచి మినహాయించిన 1.5 శాతం మొత్తాన్ని తిరిగి వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం పారదర్శకత పాటించాలని, ఉద్యోగ సంఘాలతో సంప్రదింపులు జరిపి నిర్ణయాలు తీసుకోవాలని రూప్ సింగ్ సూచించారు. ఉద్యోగులు, పెన్షనర్లలో నెలకొన్న అసంతృప్తిని తొలగించే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని, లేకపోతే ఉద్యోగ సంఘాలు భవిష్యత్తు కార్యాచరణపై ఆలోచించాల్సి వస్తుందని హెచ్చరించారు. టీఎస్ యూటీఎఫ్ కామారెడ్డి జిల్లా కోశాధికారి రూప్ సింగ్ మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్) అమలులో పారదర్శకత పాటించాలని, మే నెల వేతనాల నుంచి మినహాయించిన 1.5 శాతం చందాను తిరిగి జమ చేయాలని డిమాండ్ చేసిన దృశ్యం.

## నేడు గృహాల పర్యవేక్షణ పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పర్యటన



ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**సదాశివనగర్, మే 31 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలోని పలు గ్రామాలను సోమవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. ఇందిరమ్మ ఇండ్ల పర్యవేక్షణ పలు అభివృద్ధి పనులపై పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలపడం జరిగింది. సదాశివనగర్ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహాల పర్యవేక్షణ, తదుపరి పలు అభివృద్ధి సంక్షేమాలపై నిర్వహిస్తారని కార్యకర్తలు తెలపడం జరిగింది.

# డ్రైవర్ కుమారుడి నుంచి దేశ రక్షకుడిగా...

**19 ఏళ్లకే భారత సైన్యంలో ఎంపికైన ఇస్రోజీవాడి యువకుడు సిద్ధం అక్షయ్**

**తండ్రి కష్టానికి ప్రతిఫలం -- గ్రామానికి, మండలానికి గర్వకారణమైన యువ సైనికుడు**




**కామారెడ్డి, రూరల్ మే 31 (ప్రజాజ్యోతి):** జీవితంలో గొప్ప విజయాలు సాధించడానికి ధనిక కుటుంబంలో పుట్టాల్సిన అవసరం లేదని, పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడే తత్వం ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన యువకుడు సిద్ధం అక్షయ్ నిరూపించాడు. కేవలం 19 ఏళ్ల వయసులోనే భారత సైన్యంలో (ఆర్మీ) ఎంపికై తన కుటుంబానికి, గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచాడు. సాధారణ కుటుంబంలో జన్మించిన అక్షయ్ చిన్ననాటి నుంచే దేశభక్తి భావాలు కలిగి ఉండేవాడు. పాఠశాల రోజుల నుంచే సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనే కలను గుండెల్లో పెట్టుకుని చదువుతో పాటు శారీరక దృఢత్వంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టేవాడు. తన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎన్నో కష్టాలు, సవాళు ఎదురైనా వెనకడుగు వేయకుండా నిరంతరం శ్రమించి చివరకు భారత సైన్యంలో స్థానం సంపాదించాడు. అక్షయ్ విజయం వెనుక అతని తండ్రి చేసిన త్యాగాలు, కష్టాలు ఎంతో ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించడం అంత సులభం కాదని, అయినప్పటికీ తన పిల్లలు మంచి చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే ఆశయంతో అక్షయ్ తండ్రి ఎన్నో ఇబ్బందులను భరించారని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పిల్లల భవిష్యత్తు విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదని తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడి సంపాదించిన ప్రతి రూపాయిని కుటుంబ అవసరాలతో పాటు పిల్లల చదువులకు వెచ్చించిన తండ్రి శ్రమకు నేడు అక్షయ్ సాధించిన విజయం నిజమైన ప్రతిఫలంగా నిలిచిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. తండ్రి పడిన కష్టాలను దగ్గరగా చూసిన అక్షయ్, జీవితంలో తప్పకుండా ఎదగాలనే సంకల్పంతో ముందుకు సాగాడని పేర్కొన్నారు.

భారత సైన్యంలో ఎంపిక కావడం అంత సులభమైన విషయం కాదని, శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, పోటీ తత్వం అవసరమని నిపుణులు చెబుతున్నారు. అక్షయ్ ప్రతిరోజూ కఠినమైన సాధన చేస్తూ తన లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించాడని స్నేహితులు తెలిపారు. పరుగు, వ్యాయామం, శిక్షణ కార్యక్రమాలతో పాటు రాత పరీక్షలకు కూడా సమర్థంగా సిద్ధమై అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేశాడన్నారు.

ఆర్మీ ఎంపిక వార్త గ్రామానికి చేరిన వెంటనే ఇస్రోజీవాడిలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గ్రామస్తులు, యువకులు, స్నేహితులు, బంధువులు అక్షయ్ ఇంటికి చేరుకుని అభినందనలు తెలిపారు. పూలమాలలు వేసి సత్కరించడంతో పాటు మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో ఒక యువకుడు భారత సైన్యంలో ఎంపిక కావడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొన్నారు. అక్షయ్ సాధించిన విజయం గ్రామీణ ప్రాంతాల యువతకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. నేటి యువతలో చాలామంది ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే ప్రభుత్వ రంగాల్లో కూడా మంచి అవకాశాలు సాధించవచ్చని ఆయన నిరూపించాడన్నారు. దేశసేవకు అంకితమయ్యే యువత మరింత ముందుకు రావాలని సూచించారు.

ఇస్రోజీవాడి గ్రామ చరిత్రలో అక్షయ్ విజయం ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచిపోతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామం నుంచి మరిన్ని యువకులు సైన్యం, పోలీసు, ఇతర ప్రభుత్వ రంగాల్లో రాణించేలా ఈ విజయం స్ఫూర్తినిస్తుందని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిన అక్షయ్‌ను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా అక్షయ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తమ కుమారుడు చిన్నప్పటి నుంచే దేశసేవ చేయాలనే లక్ష్యంతో కష్టపడ్డాడని, అతని కల నెరవేరడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో దేశ రక్షణలో తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి కుటుంబానికి, గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఫోటో రైట్ అప్:

భారత సైన్యంలో ఎంపికై ఇస్రోజీవాడి గ్రామానికి గర్వకారణంగా నిలిచిన సిద్ధం అక్షయ్. డ్రైవర్‌గా కష్టపడి కుమారుడిని ఉన్నత స్థాయికి చేర్చిన తండ్రితో కలిసి అక్షయ్.



# 'రాకా' నుంచి గ్లింప్స్ రాబోతుందా?

## అల్లు అర్జున్ మూడు షేడ్స్‌లో కనిపించబోతున్నాడా..!

'పుష్ప' ఫ్రాంచైజీతో దేశవ్యాప్తంగా సంచలన క్రేజ్ సంపాదించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న సంగతి తెలిసిందే. తాత్కాలికంగా 'రాకా' పేరుతో ప్రచారంలో ఉన్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకోణ్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమా భారతీయ సినీ పరిశ్రమలోనే అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రాల్లో ఒకటిగా చెప్పబడుతోంది. సినిమాకు సంబంధించిన అధికారిక వివరాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నప్పటికీ, ప్రాజెక్ట్‌పై రోజుకో కొత్త వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'రాకా' సినిమా నుంచి ఫస్ట్ గ్లింప్స్‌ను ఈ ఏడాది ఆగస్టులో విడుదల చేసే దిశగా చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తోందట. సినిమా ప్రపంచాన్ని, కథ నేపథ్యాన్ని, విజువల్ స్కేల్‌ను పరిచయం చేసే విధంగా ఈ గ్లింప్స్‌ను రూపొందిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అట్లీ తన సినిమాల్లో భారీ విజువల్స్, మాస్ ఎలిమెంట్స్, ఎమోషనల్ కథనాలకు పేరుగాంచిన దర్శకుడు. ఈసారి అల్లు అర్జున్‌తో కలిసి అంతర్జాతీయ స్థాయి విజువల్ అనుభూతిని అందించేలా 'రాకా'ను రూపొందిస్తున్నట్లు సమాచారం. అందుకే గ్లింప్స్‌పై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ సినిమాలో అల్లు అర్జున్ పాత్రకు సంబంధించిన ఆసక్తికర వార్త కూడా వైరల్ అవుతోంది. అందుతున్న సమాచారం ప్రకారం బన్నీ ఈ చిత్రంలో మూడు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నారట. కథలో కీలకమైన మూడు దశలను ప్రతిబింబించేలా ఆయన పాత్ర డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇప్పటికే షూటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అట్లీ ముందుగా సిద్ధం చేసుకున్న ప్రణాళిక ప్రకారమే చిత్రీకరణ జరుగుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. ఇక సంగీత బాధ్యతలను యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆయన కంపోజ్ చేస్తున్న ట్యూన్స్‌పై చిత్ర యూనిట్ చాలా నమ్మకంగా ఉందని తెలుస్తోంది. సినిమా కథ, విజువల్స్‌తో పాటు సంగీతం కూడా ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం గ్లింప్స్ విడుదలపై వస్తున్న వార్తలపై అధికారికంగా క్లారిటీ లేదు. గ్లింప్స్ విడుదలైతే 'రాకా' ప్రపంచం ఎలా ఉండబోతోందో, అట్లీ-బన్నీ కాంబినేషన్ ప్రేక్షకులకు ఎలాంటి సరికొత్త అనుభూతిని అందించబోతోందో తొలి క్లారిటీ వచ్చే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వెండితెరపై ఎంట్రీ ఇస్తున్న 'రాను బొంబాయికి రాను' భామ!



'రాను బొంబాయికి రాను' ఫోక్ సాంగ్ ఎంత సూపర్ హిట్ అయిందో అందరికి తెలిసిందే. లిరిక్స్ కంటే ఎక్కువగా రామ్ రాథోడ్, లిఖిత వేసిన స్టెప్పులు బాగా వైరల్ అయ్యాయి. అంతేకాదు ఈ ఒక్క పాటతో లిఖిత..తెలుగు ఆడియన్స్‌కి బాగా దగ్గరైంది. ఈ పాట తర్వాత వరుస అవకాశాలతో దూసుకెళ్తుంది. అయితే ఇన్నాళ్లు ప్రైవేట్ ఆల్బమ్స్‌తో అలరించిన లిఖిత..ఇక ఇప్పుడు హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతుంది. నటుడు, దర్శకుడు కృష్ణ మాయ ఆమెను టాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాడు. సామ్రాట్, డీమోన్ పవన్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'సాం3' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఈ రోజు పూజా కార్యక్రమాలతో 'సాం3' సినిమా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అశోక్ కుమార్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ లిఖిత మాట్లాడుతూ – డైరెక్టర్ గారు ఈ స్క్రిప్ట్ చెబుతున్నప్పుడే మూవీ ఎలా ఉంటుంది అనేది క్లియర్ గా తెలిసింది. నేను ఫోక్ సాంగ్స్ నుంచి చిన్న గ్యాప్ తీసుకున్నాను. హీరోయిన్ గా మంచి రోల్స్ చేయాలనే ఫోక్ సాంగ్స్ కు గ్యాప్ ఇచ్చాను. అయినా మంచి ఆల్బమ్ వస్తే తప్పకుండా చేస్తాను. నేను ఒక బెస్ట్ స్క్రిప్ట్ కోసం ఎదురుచూస్తున్న టైమ్ లో ఈ మూవీ ఆఫర్ వచ్చింది. సామ్రాట్, పవన్ లాంటి కోస్టార్స్ దొరకడం హ్యాపీగా ఉంది. ఎలాంటి స్క్రిప్ట్ పేపర్ లేకుండా మేమంతా కథను ఓన్ చేసుకుని నటించాం. అదంతా మా డైరెక్టర్ వల్లే సాధ్యమైంది' అన్నారు. దర్శకుడు కృష్ణమాయ మాట్లాడుతూ... లిఖి, డీమోన్ పవన్ కొత్త వాళ్లు ఎలా నటిస్తారో అనుకున్నాను గానీ పర్ ఫార్మెన్స్ ఇరగదీశారు. మా టెక్నీషియన్స్ అందరూ అద్భుతమైన ఔట్ పుట్ ఇచ్చారు. 'సాం3' సినిమా ఖచ్చితంగా విజయం సాధిస్తుందని నమ్మకంతో ఉన్నాం' అన్నారు. హీరో డీమోన్ పవన్ మాట్లాడుతూ – బిగ్ బాస్ తర్వాత నేను ఎలాంటి మూవీ చేయాలని ఆలోచిస్తున్న టైమ్ లో డైరెక్టర్ కృష్ణ మాయ ఈ స్క్రిప్ట్ చెప్పారు. చాలా మంచి స్క్రిప్ట్ ఇది. ఆయన స్క్రిప్ట్ చెబుతుంటే ఇంకా వినాలని అనిపించింది. అంత ఎక్స్ ప్రెసివ్ గా స్టోరీ చెప్పారు. ఇలాంటి దర్శకుడితో వర్క్ చేస్తే నటుడిగా నాకు మంచి పేరొస్తుందని నమ్మాను. మేమంతా ఈ సినిమా కోసం ఎలాంటి డైలాగ్స్ లేకుండా ఆన్ సెట్ ఇంప్రూవైజ్ చేసుకుంటూ నాచురల్ గా నటించాం. తక్కువ టైమ్ లో మేమంతా క్వాలిటీగా సినిమా చేశాం. అన్నారు.



# శింబు టాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమా?.. తెలుగు డెబ్యూపై మళ్లీ జోరందుకున్న చర్చ

కోలీవుడ్ స్టార్ హీరో శింబుకు తెలుగు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన అభిమాన వర్గం ఉంది. ఆయన నటించిన అనేక తమిళ చిత్రాలు తెలుగులో డబ్బింగ్ అయి మంచి విజయాలు సాధించడంతో టాలీవుడ్‌లో కూడా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. అయితే ఇంతటి క్రేజ్ ఉన్నప్పటికీ శింబు ఇప్పటివరకు నేరుగా తెలుగు సినిమాలో నటించలేదు. దీంతో ఆయన టాలీవుడ్ ఎంట్రీ గురించి తరచూ వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా మరోసారి ఈ అంశం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కొన్ని నెలలుగా శింబు ఓ ప్రముఖ తెలుగు నిర్మాణ సంస్థతో సినిమా చేయబోతున్నారనే ప్రచారం సాగుతోంది. గతంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో శింబు హీరోగా ఓ చిత్రం తెరకెక్కనున్నట్లు వార్తలు వచ్చాయి. మనసనమహా' షార్ట్ ఫిల్మ్‌తో గుర్తింపు పొందిన దర్శకుడు దీపక్ రెడ్డి చెప్పిన కథ నిర్మాతలను ఆకట్టుకుందని, శింబు కూడా ఆ కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆ తర్వాత ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ఇప్పుడు తాజాగా మరో కొత్త కథతో శింబు ముందుకు వచ్చినట్లు సమాచారం. యువ దర్శకుడు కీర్తిశ్వరన్ చెప్పిన కథ ఆయనను బాగా ఆకట్టుకుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇటీవల విడుదలైన 'డ్యూడ్' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న కీర్తిశ్వరన్, కొత్త తరహా కథాంశంతో శింబును మెప్పించినట్లు తెలుస్తోంది. మొదట ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించే అవకాశాలు ఉన్నాయని వార్తలు వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్ర నిర్మాణ బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. ఇక శింబు కెరీర్ విషయానికి వస్తే, బాలనటుడిగా సినీ ప్రయాణం ప్రారంభించిన ఆయన 2002లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. ప్రేమకథలు, యాక్షన్ డ్రామాలు, మాస్ ఎంటర్‌టైనర్‌లతో తమిళ ప్రేక్షకులను అలరిస్తూ స్టార్ హీరోగా ఎదిగారు. ఒక దశలో తెలుగులో కూడా ఆయన సినిమాలకు మంచి మార్కెట్ ఏర్పడింది. అయితే వరుస పరాజయాలు, వ్యక్తిగత వివాదాల కారణంగా కొంతకాలం కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ తిరిగి వరుస విజయాలతో బలంగా కమ్‌బ్యాక్ ఇచ్చిన శింబు, ప్రస్తుతం తన కెరీర్‌ను కొత్త దిశగా తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు మార్కెట్‌పై దృష్టి పెట్టడం ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే పలువురు తమిళ హీరోలు నేరుగా తెలుగు సినిమాలు చేసి విజయాలు సాధిస్తున్న నేపథ్యంలో శింబు కూడా అదే బాటలో నడవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.



# ఏడేళ్ల ప్రేమకు పెళ్లి ముహూర్తం..

## ప్రియాంక జైన్‌తో వివాహంపై క్లారిటీ ఇచ్చిన శివకుమార్

తెలుగు బుల్లితెర ప్రేక్షకులకు ఎంతో పరిచయమైన జంటల్లో ప్రియాంక జైన్, శివకుమార్ ఒకరు. 'మౌనరాగం' సీరియల్ ద్వారా పరిచయమైన వీరిద్దరూ మొదట మంచి స్నేహితులుగా మారి, ఆ తర్వాత ఆ స్నేహం ప్రేమగా మారింది. గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట ప్రస్తుతం లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో కూడా కొనసాగుతోంది.వీరి ప్రేమ వ్యవహారం గురించి అభిమానులకు ఎప్పటి నుంచో తెలుసు. దీంతో సోషల్ మీడియాలోనూ, ఇంటర్వ్యూల్లోనూ వీరిద్దరికి తరచూ ఎదురయ్యే ప్రశ్న ఒక్కటే.. "పెళ్లి ఎప్పుడు?" అనే విషయం. తాజాగా ఈ ప్రశ్నకు శివకుమార్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు.ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తమ ప్రేమ ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మాది ఏడేళ్ల ప్రేమ. మొదట ప్రియాంకే నాకు ప్రపోజ్ చేసింది. ఆమె ప్రపోజ్ చేసిన రెండు రోజుల తర్వాత నేను ఓకే చెప్పాను. అప్పటి నుంచి మా బంధం మరింత బలపడింది అని తెలిపారు. లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌పై కూడా ఆయన స్పందించారు. మేము కలిసి ఉండటానికి ముందే మా కుటుంబ సభ్యుల అనుమతి తీసుకున్నాం. రెండు కుటుంబాలు కూడా మా నిర్ణయాన్ని గౌరవించాయి. వారి అంగీకారంతోనే మేము లివ్-ఇన్‌లో ఉన్నాం అని చెప్పారు. పెళ్లి విషయానికి వస్తే, ప్రస్తుతం ఇద్దరూ కలిసి ఒక ఇంటిని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. మా కలల ఇల్లు నిర్మాణంలో ఉంది. అది పూర్తయిన వెంటనే ఈ ఏడాదిలోనే పెళ్లి చేసుకుంటాం. పెళ్లి కోసం ఇప్పటికే కొన్ని ప్రత్యేక ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకున్నాం అని అన్నారు. తమ వివాహాన్ని ఉత్తరాఖండ్‌లోని ఓ పవిత్ర ఆలయంలో నిర్వహించాలని భావిస్తున్నట్లు శివకుమార్ తెలిపారు. యోగి నారాయణ్ ఆలయంలో పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నాం. పురాణాల ప్రకారం శివపార్వతుల వివాహం కూడా అక్కడే జరిగినట్లు చెబుతారు. అందుకే ఆ ప్రదేశం మాకు ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది అని వివరించారు.ఆలయంలో సాంప్రదాయబద్ధంగా వివాహం జరిగిన అనంతరం హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే భవిష్యత్తులో నిర్మిస్తున్న ఇంట్లో రెండు కుటుంబాలు కలిసి ఉండేలా ప్రణాళికలు వేసుకున్నామని వెల్లడించారు. నేను నా కుటుంబంతో, ప్రియాంక తన కుటుంబంతో కాకుండా అందరం కలిసి ఒకే ఇంట్లో ఉండాలని కోరుకుంటున్నాం. కుటుంబ బంధాలకు మేము ఎంతో విలువ ఇస్తాం అని శివకుమార్ తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967